# సూర్య


www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 25, అక్టోబర్ 2024 పేజీలు - 8


## ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామ లింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

# అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలి






### రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : మెరుగైన జీవితాలను అందించేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. గురువారం అయన సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్‌కు ముందుగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర గవర్నర్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి సూర్యాపేట లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు వారు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శనలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు

మిగతా 3లో

# రక్తదానం చేయండి.... ప్రాణదాతలు కండి

### పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా

### జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన కార్యక్రమాలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్





***నల్గొండ జిల్లా బ్యూరో***

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాలను చేపట్టారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో మేఘ రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కండి అని యువతకు పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందన ఏమన్నారు రక్తదాన శిబిరంలో ఎక్కువగా యువకులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సుమారు 300 యూనిట్లు చేశారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయాలని ఎంతో మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం అందక ఇబ్బంది పడుతున్నారన్నారు అలాంటి వారిని ఆదుకొని ప్రాణదాతలు కావాలన్నారు. పోలీస్ శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయడానికి సమాజ సేవ చేయుటకు ముందుంటారా అన్నారు. ఈ సందర్భంగా వివిధ ఫౌండేషన్ల తరఫున, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామ నాయక్ నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి, ఏఆర్ డి.ఎస్.పిఎస్పి శ్రీనివాస్, రమేష్ రాఘవరావు, టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ డానియల్, సిఐ కొండల్ రెడ్డి, ఎస్ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, ఐదవ యోజన కాంగ్రెస్ నాయకులు కంచర్ల ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ప్రాజెక్టుకు భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు

### 20 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

### ఈ సీజన్లో ఇది ఆరవసారి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : కృష్ణానది పరివాహక ప్రాంతంలో భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో జలకలను సంతరించుకొని పూర్తిస్థాయిలో నీటిమట్టాలతో తోనికి సలాడుతున్నాయి. దీంతో గురువారం సాయంత్రం సమయానికి నాగార్జునసాగర్ జలాశయనికి శ్రీశైలం ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండటంతో భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 20 క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు తెలిపారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 590 అడుగులు మైంటైన్ చేస్తూ న్నా మని ప్రస్తుతం సాగర్ గరిష్ట స్థాయి నీటిమట్టం 312 టీఎంసీలకు గాను 312 టీఎంసీలు నేటి నిల్వలో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు జలాశయం నుండి 2,10,149 క్యూసెక్కుల భారీ వరద నీరు ఇన్ఫ్లో సాగర్ ప్రాజెక్టు జలాశయానికి వచ్చి చేరుతుండగా

మిగతా 3లో

# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి.యల్.ఆర్



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతికి సంతాపం తెలుపుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి.యల్.ఆర్ నాగయ్య కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయాన్ని అందించినందుకు అడవిదేవులపల్లి మీడియా తరఫున ధన్య వాదాలు తెలియజేశారు.

# మాజీ ఎంపిపి సమక్షంలో యేకుల సురేష్ జన్మదిన వేడుక



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మన కార్యాలయం-మన అందరి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్, కొడిదల వెంకటయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, రమేష్, మహేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సన్నవడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని వారు తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు అధికారులు చేశారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి తొమ్మిది నెలలోనే 18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందని త్వరలోనే మిగిలిన వారికి రుణమాఫీ చేస్తుందని వారు అన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడవద్దని వారికి కూడా త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని వారు అన్నారు.

# చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## మండల విద్యాధికారి గోప్యానాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; ఉపాధ్యాయులు చదువు చెప్పడంతోపాటు చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి బౌశత్తును తీర్చి దిద్దాలని మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యానాయక్ అన్నారు. ఆయన గురువారం మండల పరదిలోని తౌక్లాపూర్ ఉన్నత పాఠవాలను సందర్శించి, జర్గుతున్న యస్.ఎ -1 పరీక్షలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, విద్యార్థులు పరిక్షల్లో ఉత్తమ ఫలితాలు సాదించేందుకు ఉపాధ్యాయులు తగిన విదంగా కృషి చేయాలన్నారు. మండల వ్యాపితంగా జర్గుతున్న యస్.ఎ -1 పరిక్షలను పకడ్బందిగా నిర్వహిస్తూన్నామని తెలిపారు. విద్యార్థులు క్రింది స్తాయి నుండే జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. చేడు అలవాట్లకు దూరంగా వుండాలని, కృషి పట్టుదలతో చదివి మీరు చదువుతున్న పాఠశాలకు ,మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేచ్చి పెట్టాలని కోరారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. పరిక్షల సమయంలో ఉపాద్యాలు హాజరైవిదంగా చర్యలు తీసుకోవాలని, అందరు అప్రమత్తంగా వుండాలని అవకతవకలకు తావివ్వరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మూసి నదిని పరిశీలించిన గోలి పింగల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మూసి నది ప్రక్షాళనలో భాగంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మక్తఅనంతారం, పిలాయిపల్లి వద్ద ప్రవహిస్తున్న మూసి నదిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి గురువారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి నదిని పునరుజ్జీవింపచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. మూసి పరివాహక రైతాంగ కన్నీటి బాధలను తీర్చేందుకు మూసి ప్రక్షాళన కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టడం హర్షనీయని అన్నారు. మూసి కాలుష్యం వలన పరివాహక రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి వివరించడం జరిగిందని తెలిపారు. మూసి నది ప్రక్షాళన చేపట్టడం వలన జిల్లాలోనే మూసి పరివాహ ప్రాంతం ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుతుందని అన్నారు. మూసి నదిలో గోదావరి జలాలు కలిపి జీవన దిగా మార్చి మూసి పరివాహక రైతులకు ఉపశమనం కలిగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యచరణ చేపడుతుందని త్వరలో రైతుల కష్టాలు తీరనున్నాయాన్ని, ఎవరు అడ్డుకోవాలని ప్రయత్నించిన కాంగ్రెస్ ప్రభుత్వం మూసి ప్రక్షాళన చేసి రైతులకు న్యాయం చేస్తుందని గోలి పింగల్ రెడ్డి అన్నారు. వారితో పాటు పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె బాలరాజు, మాజీ ఎంపీటీసీ వాణివీరునాయక్, పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షుడు ఎండి మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల పొదుపు డబ్బులు వెంటనే చెల్లించాలి

## - గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : చేనేత కార్మికులు పొదుపు చేసుకున్న డబ్బుల నుండి వ్యక్తిగత రుణాలు పట్టుకోవద్దని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నందున బ్యాంకు అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురించేయకుండా తక్షణమే డబ్బులు చెల్లించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు బ్యాంకు అధికారులను కోరారు. గురువారం రోజున ఆయన భువనగిరి పట్టణ కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేసి విలేఖరులతో మాట్లాడుతూ (చేనేతకు చేయుత) త్రిఫ్ట్ డబ్బుల విడుదల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సభలో చేనేత కార్మికులు తమ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారంతో పాటు చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు వెంటనే మాఫీ చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. మూడు సంవత్సరాలుగా చేనేత కార్మికులు పొదుపు చేసుకున్న త్రిఫ్ట్ డబ్బుల చెల్లింపులో వ్యక్తిగత రుణాలు పట్టుకోవద్దని చేనేత కమిషనర్ హైదరాబాద్ ద్వారా జిల్లా చేనేత అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బ్యాంక్ అధికారులు వ్యక్తిగత రుణాలు వెంటనే చెల్లించాలని చేనేత కార్మికులను ఒత్తిడి చేయడం సరికాదని ప్రభుత్వ ఆదేశాల మేరకు కాలయాపన చేయకుండా త్రిఫ్ట్ డబ్బులు వెంటనే కార్మికులకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, కోడి బాలనర్సింహా, ఉన్నారు.

# అధిక ధరలను తక్షణమే తగ్గించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కమిటీ సభ్యులు బోజ్జా శీను, అల్లిపురం సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట్ల లింగయ్య, పులసరి వెంకట ముత్యం, రవి, శ్రీను, యాదగిరి పాల్గొన్నారు.



## ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు



గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారీ డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సుమారుగా 250 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మన్ ఎం.డి.అలీం, వి.ఏ.ప్రవీణ్, గోపాలమిత్రలు గోవింద్ కృష్ణ, సోమశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సుబ్బారావుకి అభినందనలు తెలిపిన కట్టెల శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జూనియర్ అకౌంట్ ఆఫీసర్‌గా జాయినింగ్ అయిన కొత్తపల్లి బాబురావుకు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు ప్రశాంత్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంట సుమంత్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న రాష్ట్ర కోఆర్డినేటర్ బాకీ తరుణ్ శివతేజ పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సభ్యత్వ నమోదు కార్యక్రమం నల్లగొండ మండలం, జి.చెన్నారం, కొత్తపల్లి గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు ధర్మారావు, జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సభ్యత్వం ఇంచార్జి పోతేపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి ప్రమోద్, చామకురి మహేష్, సభ్యత్వ ప్రముఖ్ పనస సురేష్ గౌడ్ సీనియర్ నాయకులు కొప్పుల సురారెడ్డి మండల ఉపాధ్యక్షుడు బుచ్చాల నాగరాజు,బూతు అధ్యక్షులు ఉప్పునూతల శ్రీహరి, నక్క కళ్యాణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి సుబ్బారావుకు అభినందనలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : జూనియర్ అకౌంట్ ఆఫీసర్‌గా జాయినింగ్ అయిన కొత్తపల్లి బాబురావుకు ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు అధ్యక్షతన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లపాక వెంకన్న, కోటేశ్వరి రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలి

(మొదటిపేజీ తరువాయి)

వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు. మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తక్కువ వ్యవదిలోనే దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ,తలసరి ఆదాయంలో సైతం ముందున్న రాష్ట్రంగా ముందుకు వెళుతున్నదని ,ప్రత్యేకించి ఐటి, సాఫ్ట్ వేర్, ఫార్మా ,సైన్స్ రంగాలలో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని, వ్యవసాయంలో సైతం ముందుందని ,28 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను వ్యవసాయానికి కేటించడం జరిగిందని, ప్రతి సంవత్సరం ఆరు లక్షల నూతన ఆయకట్టును సృష్టించి వచ్చే ఐదేళ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వానికి అన్ని విషయాలలో చురుకైన సహకారం అందిస్తున్నదని, ఆహార భద్రతలో భాగంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందజేస్తున్నామని, వారు మెరుగైన ఆహారాన్ని భుజించాలన్న ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి సన్నబియాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు అదనంగా 500 రూపాయల బోనస్ ను సన్నధాన్యానికి ఇస్తున్నామని, దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఈ వానాకాలం 150 లక్షల మెట్ టన్నుల వరి ధాన్యం రాష్ట్రంలో పండించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేయాలని తమ లక్ష్యమని, రైతుల పండించిన ధాన్యం సేకరించేందుకు 20వేల కోట్ల రూపాయలను అడ్వాన్స్ గా ఉంచడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలో నీటిపారుదల సౌకర్యం కింద ఆరు లక్షల 16 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు రావాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. సూర్యాపేటకు సంస్కృతి, సంప్రదాయాల పరంగా, చరిత్రపరంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, మసీదులు, బౌద్ధ స్థలాలు, చర్చిలతోపాటు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్‌తో పంచుకున్నారు. పేరిణి రాజ్ కుమార్, వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు, కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు, వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి, కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా ,డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం.గోపయ్య, కవి పెద్దిరెడ్డి గణేష్, థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి. వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు, కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు.కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

## సాగర్ ప్రాజెక్టుకు భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు

(మొదటిపేజీ తరువాయి)

అంతే మొత్తంలో వచ్చిన వరద నీటిని వచ్చినట్లుగానే అవుట్ ఫ్లోగా దిగువకు నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్ట్ అధికారులు అన్నారు. క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 1,62,000 క్యూసెక్కులు, రైట్ కెనాల్ ద్వారా 10,350 క్యూసెక్కులు, లెఫ్ట్ కెనాల్ ద్వారా 61 73 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28, 826 క్యూసెక్కులను, ఎస్ఎల్బీసీ ద్వారా 2,400 క్యూసెక్కులను మొత్తంగా కలిపి 2,10,149 క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని అధికారులు పేర్కొన్నారు.

## సరస్వతమ్మకు కాంగ్రెస్ నాయకుల నివాళులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు కాంగ్రెస్ నాయకులు గనగాని అనిల్ తల్లి గనగాని సరస్వతమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సరస్వతమ్మ పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గనగాని అనిల్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామ చంద్రు గౌడ్, అవిశెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పురుగుల వెంకన్న, బద్ధం నాగార్జున రెడ్డి, ఉయ్యాల అంజయ్య,బయ్యని రాజు, బుంగపట్ల యాకయ్య, కోమటి మత్స్య గిరి, బద్ధం వెంకట్ రెడ్డి, బందెల రవి, కొయ్యల కారి నరేందర్, బుర్ర యాదయ్య, బీసు యాదయ్య, కోల శివ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే విద్యుత్ ఉద్యోగుల మహాధర్నాను జయప్రదం చేయాలి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : విద్యుత్ ఉద్యోగ కార్మికుల, ఆర్టిజన్ కార్మికుల సమస్యల యొక్క దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని, తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం 1104 చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారంమండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఉద్యోగుల మహా ధర్నా కార్యక్రమం యొక్క వాల్ పోస్టర్ నీ తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో నేడు ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ విద్యుత్ కార్యాలయం మింట్ కాంపౌండ్ వద్ద నిర్వహించ తలపెట్టిన విద్యుత్ ఉద్యోగ కార్మికుల ఆర్టిజన్ కార్మికుల యొక్క దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మహాధర్నకు, ఆయన పిలుపునిచ్చారు. ఈ ధర్నా యొక్క వాల్ పోస్టర్ సోమేశ్వర్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు, విద్యుత్ ఉద్యోగుల యొక్క దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి సంస్థలో ఎన్నో ఏళ్లుగా ఆర్టిజన్ కార్మికులుగా పనిచేస్తున్నటువంటి కార్మికులను వెంటనే సంస్థలో విలీనం చేసుకొని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గంగుల సోమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ట్రెజరర్ మేకల సురేష్, జాయింట్ సెక్రెటరీ నోముల యాదయ్య, కణతాల సత్తిరెడ్డి, కునూరు మహేష్, యాదగిరి, చాంద్ హర్షద్ పాల్గొన్నారు.

# నౌకాదళ క్విజ్ పోటీలకు కోదాడ తేజ విద్యాలయ విద్యార్థుల ఎంపిక



కోదాడ, మేజర్‌న్యూస్ : జాతీయ స్థాయిలో భారత నావికా దళం థింక్యూ 2024 పేరు మీద పాఠశాల స్థాయి విద్యార్థులకు దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో తేజ విద్యాలయం జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల నిర్వాహకులు గురువారం ప్రకటన తెలిపారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 9000 పాఠశాలల విద్యార్థులు మూడు దశల్లో రాత పరీక్ష, మౌఖిక పరీక్ష వ్రాయగా అందులో వడపోత పోసి ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర విభాగాలుగా నాలుగు ప్రాంతాల్లో నుంచి జాతీయ స్థాయిలో తుది పోటీలకు అత్యుత్తమంగా నిలిచిన 16 పాఠశాలల జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. కాగా అందులో తెలంగాణ నుంచి రెండు పాఠశాలలు ఎంపిక కాగా, వాటిలో కోదాడ తేజ విద్యాలయ, హైదరాబాద్‌లోని జాన్సన్ గ్రామర్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నోముల సృజన్ గుప్త, కొంద్ర నవీన్ కుమార్ (10వ తరగతి) జట్టు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. వీరికి తుది పోటీలు నవంబర్ 7, 8వ తేదిలలో కేరళలోని ఎఝిమల భారతీయ నావికా శిక్షణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని క్విజ్ నిర్వాహకులు లేఖ పంపినట్లు తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ పోటీలకు ఎంపికైన 16 పాఠశాలలకు చెందిన (32) మంది విద్యార్థులతో పాటు ప్రతి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు, ఒకరి తల్లి/తండ్రికి ఈ క్విజ్ పోటీల వేది కకు ఆహ్వా నించారు. వీరికి విమాన ప్రయాణం, వసతి, భోజన సౌకర్యాలతో అన్ని ఏర్పాట్లను భారత నావికా దళం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు.

# కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో రాంపూర్ తండా గ్రామానికి చెందిన గుగులోతు మీట్య నాయక్, గత వారం క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది. విషయాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అండగా నేనున్నా అంటూ కార్యకర్తలు ఎవరు అధర్య పడవద్దని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వారి ఆర్థిక సాయంతో మల్కలపల్లి మాజీ ఎంపిటిసి గుగులోతు బద్దు నాయక్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యకర్తలు చురుకుగా పనిచేసి మన నాయకులను స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవడానికి శాయశక్తుల కృషి చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో పానుగోతు హిరాలల్ నాయక్, దిరావత్ మంగ్యా నాయక్, రామావత్ మహేందర్ నాయక్, గూగులోల్ హాచ్య నాయక్, గూగులోల్ కిషన్ నాయక్, పానుగోతు సంతోష నాయక్, రమావత్ వీరన్న నాయక్, గూగులోతు దస్లి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటం

## మాలలు నిరసనలు ధర్నాలు చేయాలి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాలలు నిరసనలు. ధర్నాలు చేయాలని మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్ నామ లింగయ్య పిలుపునిచ్చారు. మాల మహానాడు కో చైర్మన్ తాళ్లపల్లి రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముళ్లగిరి కాంతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈరోజు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన నాగార్జునసాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం హాలియా గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. కో చైర్మన్ తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాలలు లందరూ నిరసనలు ధర్నాలు తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. అదే విధంగా నవంబర్ 24న హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి మాలలు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ముండ్ల గిరి కాంతయ్య రాష్ట్ర వైస్ చైర్మన్ గాజుల పున్నమ్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నమల్ల అనిల్, జిల్లా కో చైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, సంద యాదగిరి, నామ చక్రవర్తి, అంగరాజు స్వర్ణలత, పేయల గీత, మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్‌గా నామ లింగయ్య, కో-కన్వీనర్‌గా చింతమల్ల పాండురంగయ్య, నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా లకుమాల లింగయ్య, అన్నిమల్ల డిండి ప్రసాద్ నియోజకవర్గ కమిటీ మెంబర్గా రేపు మాదరి బాలరాజు, అనుముల మండల కన్వీనర్‌గా రువ్వ వెంకటేశ్వర్లు, కో-కన్వీనర్లుగా బూరుగు వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లుగా రాయల వెంకన్న, నిడమనూరు మండల కన్వీనర్‌గా రామాంజనేయులు కో కన్వీనర్‌గా నాగటి సృజన్, త్రిపురారం మండల కన్వీనర్‌గా డాల్ రామకృష్ణ, కో కన్వీనర్‌గా గండమల్ల యాదయ్య, హూ కన్వీనర్‌గా కొల్లి రాజు, పెదవుల మండల కన్వీనర్‌గా మద్దూరి శ్రీను, కో కన్వీనర్‌గా ముస్కు సతీష్, కో కన్వీనర్‌గా పసుల రవికుమార్, తిరుమలగిరి మండల కన్వీనర్‌గా గోగు ప్రమోద్, కో కన్వీనర్‌గా జంగాల వీరేందర్ కో కన్వీనర్‌గా జంగాల శ్రీనివాస్, సాగర్ మున్సిపాలిటీ కన్వీనర్‌గా సాగర్ బాబు, కో కన్వీనర్‌గా కొచ్చర్ల నాగేంద్ర కుమార్, గుర్రంపోడు మండల కన్వీనర్‌గా ముసుకు పృధ్వి, కో కన్వీనర్ వల్కి మల్లేష్‌ను నియమించి నియమక పత్రం అందజేయడం జరిగినది.

# కూచిపూడి గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో 225 సర్వేనెంబర్ లొ ప్రభుత్వానికి సంబంధించినటువంటి 31 ఎకరం 8 కుంటల భూమి కబ్జాలకు గురి అయినదని కూచిపూడి గ్రామ ప్రజలు కోదాడ ఆర్డిఓ ఫిర్యాదు చేయగా కోదాడ ఆర్డిఓ కోదాడ సర్వేయర్‌తో బుధవారం సర్వే నిర్వహించారు. ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న 26 మందికి నోటీసులు అందజేశారు. కోదాడ డి ఐ ఆధ్వర్యంలో కూచిపూడి గ్రామంలోని 225 సర్వేనెంబర్



భూమి ని సర్వే చేశారు. ఈ సందర్భంగా డిఐ మచ్యనాయక్ మాట్లాడుతూ 225 సర్వేనెంబర్ లో ఉన్నటువంటి సరిహద్దులు గుర్తించి రెండు మూడు రోజుల్లో ఆర్డీవోకి నివేదిక ఇస్తామని తెలియజేసినారు. ఈ యొక్క సర్వేలో డిఐతో పాటు మండల సర్వేర్ నాగార్జున రావు ఆర్ఐ శశిధర్ చైన్ మ్యాన్ బంధగి, గ్రామ ప్రజలు చాప తిరుపతయ్య శెట్టి, పూర్ణచంద్రరావు శెట్టి, శ్రీనివాసరావు, రామకృష్ణ, మిర్యాల నాగేశ్వరావు, చాప నాగేశ్వరావు, ఫకీరయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు. గురువారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులను ఆపి హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియపరుస్తూ అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేస్తున్నవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం యొక్క ఆర్సి పేపర్లు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటివి తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా, సెల్ ఫోన్, డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్,ర్యాష్ డ్రైవింగ్, మైనర్‌లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాన్ని నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సి.ఎస్.రావు, హెడ్ కానిస్టేబుల్ సమ్మద్, హొంగార్డులు శ్రీను, వెంకన్న, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

## జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు



కోదాడ, మేజర్‌న్యూస్ : జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సహచర కౌన్సిలర్లతో కలిసి సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన వంగవీటి రామారావుని కలిసి అభినందించారు. అనంతరం చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులకు కాంపిటేటివ్ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయాల ద్వారా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన గ్రంథాలయాలను పూర్తి డిజిటలైజేషన్ చేయుటకు శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు మాట్లాడుతూ కోదాడ గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ కోళ్ల లక్ష్మీ ప్రసన్న కోటిరెడ్డి, గంధం యాదగిరి, కర్రీ శివ సుబ్బారావు, షాబుద్దీన్, లంకెల రమా నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత చీరల పంపిణీ

హాలియా, మేజర్‌న్యూస్ : సాయంత్రం పురపాలక సంఘం హాలియా కార్యాలయ ప్రాంగణంలో దీపావళి పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు అయినా స్త్రీలకు ఉచితంగా చీరలు పంపిణీ చేసిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్. అనంతరం ఆయనకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది. ఇట్టి కార్యక్రమంలో చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంక రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు గౌని రాజ రమేష్, 9వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు తక్కెళ్ళపల్లి సైదులు పాల్గొన్నారు.



### పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా

# రక్తదాన శిభిరాలు



డిండి, మేజర్‌న్యూస్ ; పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా గురువారం డిండి యువకులు రక్తదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారని యస్ రాజు అబినందించారు. ఈ సందర్భంగా యస్. రాజు విలేకర్లతో మాట్లాడుతు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా దేవరకొండ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరంలో డిండికి చేందిన 15 మంది యువకులు రక్తదానం చేశారని తెలిపారు. అదే కార్యక్రమంలో తాను కూడ రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డియస్పి గిరిబాబు, డిండి సర్కిల్ సి.ఐ సేరేష్, నాంపల్లి యస్.ఐ శోభన్ యువకులు గడ్డమీది సాయి, ఎ.టి కృష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గోన్నారు.



**కొండమల్లేపల్లి :** పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా దేవర కొం డ లయన్స్ క్లబ్లో పోలీస్ డిపార్ట్మెం ట్ వారు బ్లడ్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిం ది. దేవరకొండ డిఎస్పీ గిరిబాబు పర్యవేక్షణలో కా ర్యక్రమం నిర్వ హించడం జరిగింది. బ్లడ్ డొనేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువకులు, విలేకరులు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. దేవ రకొండ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సీఐలు, కానిస్టేబుళ్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజ యవంతం చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ చేసిన దాతలకు బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్లు కూడా అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా




సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని గురువారం మండల కేంద్రంలోని గణపవరం ఎక్స్ రోడ్‌లో పోలీస్ కళాబృందాలచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన ఆర్మీ జవానులు, పోలీసు లకు గుర్తుగా అక్టోబర్ 21 నుండి 27వ తారీకు వరకు అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాలలో భాగంగా నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి మండలంలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 పురస్కరించుకొని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం స్థానిక లయన్స్ భవన్లో డి.ఎస్.పి గిరిబాబు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్రప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ప్రారంభించారు. వందకి పైగా దాతలు రక్తము అందించగా వారికి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని ఆపదలో సమాజంలో



రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని దేవరకొండ ప్రాంతాల లో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని గర్భిణీలకు సైతం మొత్తం అందక తల్లి బిడ్డ మరణించిన సంఘటనలు ఉన్నాయని దానిని దృష్టి లో ఉంచుకొని లయన్స్ క్లబ్ పోలీసు ల సహకారంతో అమరవీరుల సంస్క రణ దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పి గిరిబాబు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్ లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, ఎం.జె.ఎఫ్ డాక్టర్ పిజే శాంసన్, చీదేళ్ల వెంకటేశ్వర్లు, పగిడిమర్రి శ్రీనివాసులు, తిప్పర్తి రుక్మారెడ్డి, వనం శ్రీనివాసులు, నీల బుచ్చయ్య కుంచకూరి లక్ష్మణ్ కర్నాటి గోవర్ధన్, లకుమారపు మల్లయ్య, దేవరకొండ సీఐ నరసింహులు దేవరకొండ రూరల్ సీఐ సురేష్, కొండపల్లి సిఐ ధనంజయ, నాంపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్సైలు అజ్మీరా రమేష్, కోటేశ్వర్, విల్సన్, వెంకటయ్య, సతీష్, రాజు, హరి, తదితరులు పాల్గొన్నారు.

**నేరడుగొమ్ము :** పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం



నాడు పోలీసుల ఆధ్వర్యంలో దేవరకొండ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న లయన్స్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దేవరకొండ ఎస్ఐ అజ్మీరా రమేష్,చందంపేట ఎస్ఐ సతీష్, నేరడుగొమ్ము ఎస్ఐ సతీష్ సమక్షంలో రక్తదానం చేసిన నాగటి హరీష్, కుంభం రామకృష్ణ ప్రతి ఒక్కరూ బాధ్యతతో రక్తదానం చేయాలని చెప్పారు.రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం అని మనం బాధ్యతతో ఇచ్చిన రక్తం ఆపదలో అత్యవసర చికిత్స ఉన్న రోగులకు అవసరానికి అంది వాళ్ళ యొక్క ప్రాణాలను నిలిపిన వాళ్ళము అవుతామని కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తం ఇచ్చి ప్రాణదాత కావొచ్చాన్నారు.కొంతమంది రక్తం ఇస్తే అనారోగ్యం పాలవుతారని అంటారు కానీ అలాంటి అపోహలు వీడాలని రక్తం ఇవ్వడం వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తం ఇచ్చి రక్త దాతలు కావాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో దేవరకొండ ఎస్ఐ అజ్మీరా రమేష్, నేరడుగొమ్ము ఎస్ఐ సతీష్, చందంపేట ఎస్ఐ సతీష్, నాగటి హరీష్ కుంభం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అంబుజా సిమెంట్ కంపెనీ నిర్మాణం పై

## తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ

### చిరుమర్తి లింగయ్య నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ కంపెనీ లపై నిర్మాణంపై బుధ వారం నిర్వహించిన ప్రజా భిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా జరిగిందని, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం ఆయన మం డల కేంద్రంలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. సిమెంట్ కంపెనీ నిర్మానికి స్థానిక ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా బయటి వ్యక్తుల అభిప్రాయాలు తీసుకు న్నారని, వేరే దూర ప్రాంతాల నుండి డిసిఎంలలో జనాలని తీసుకువచ్చి ఒక్కరికీ రెండువేల రూపాయలు బిర్యాని ప్యాకెట్ ఇచ్చారని, చిరుమర్తి లింగయ్య అన్నారు. మాజీ ఎమ్మెల్యేను ఈ నియోజకవర్గానికి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించిన నేను నా అభిప్రాయం తెలుపడానికి వెళుతుంటే మార్గ మధ్యంలో నన్ను అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిప్పారని, ఆయన విమర్శించారు. సిమెంట్ కంపెనీ నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనని, భూముల కొను గులు చెపించింది అనుమతులు ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే అయితే కేసీఆర్ ప్రభుత్వమే అయితే అప్పుడు రాని, అదానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎందుకు వచ్చిండుఅని, చిరుమర్తి లింగయ్య అన్నారు. కంపెనీల ఏర్పాటుకు మేము వ్యతిరేకం కాదు కాని, ఊర్లకు ఒక్క కిలోమీటర్ల దూరంలో పెట్టడం సరికాదని, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ వల్లే ఇక్కడ కాలుష్య కంపెనీ పెడుతున్నరని, భూముల వ్యాపారం చేసేది ఎవరో ఎక్కడి ప్రజలకు తెలుసాని, అంబుజ సిమెంట్ కంపెనీని వెంటనే నిలుపుదల చేసే విదంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ మంత్రులు బాధ్యత వహించాలని, ఆయన డిమాండ్ చేశారు. సిమెంట్ కంపనీ ని ఇక్కడ లేకుండా చేస్తే ఇక్కడ ఉన్న అన్ని గ్రామలలో రాబోయే పంచాయతీ ఎన్నికలో మేము పోటీ చేయం ఏకగ్రీవంగా మీ అభ్యర్థిలకే పదవులు ఇస్తామని, ఆయన అన్నారు. ముక్కు సూటిగా స్థానిక ఎమ్మెల్యేను నేను ఒక్కటే కోరుతున్న మీ నాయకత్వంలో ఈ జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్ళి కంపెనీ అనుమతులు రద్దు చేసి అదానీని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టి రాష్ట్రాన్ని కాపడుకుందామని, చిరుమర్తి లింగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సమా వేశంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోశబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఎన్నారం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు సాల్వేరు అశోక్, దోమల సతీష్, గోర్గె నర్సింహా, ఎండి అమీర్, టిఆర్ఎస్ నాయకులు మర్రి జలంధర్ రెడ్డి, కన్నెబోయిన బలరాం, జాడ సంతోష్, కూనూరు ముత్తయ్య, మిర్యాల మల్లేశం, గర్ధాస్ విక్రమ్, లవణం రాము, బావగోని శివ,రామిని లక్ష్మణ్, బోద్దు అల్లయ్య, మామిండ్ల కుమార్, బుర్ర శ్రీశైలం, జాడ అమరేందర్ రెడ్డి, కల్లూరి నగేష్, చెరుకు ఉపేందర్,బాసాని రాజు పాల్గొన్నారు.

# పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి మద్దతుదర, బోనస్ ఇప్పించాలి

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

### పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేసిన జగదీష్ రెడ్డి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇట్టి సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని గవర్నర్ ఆయన కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. వరదల్లో పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని.. ఎక్కడ కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ.. వారి నష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అదే సమయంలో పత్తి కి సంబంధించి మన రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రం పండించే పత్తి కంటే తెలంగాణ రాష్ట్రం రైతాంగం పండించే పత్తి మంచిదని, నాణ్యమైందని అనేక సందర్భాల్లో (సిసిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించిందిన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రైతాంగానికి 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 475 రూపాయలు బోనస్ ను కూడా ఇప్పించాలన్నారు. వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని.. రావలసిన దిగుబడి కూడా అందలేదని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి10 నుంచి 12 కింటాలు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు కింటాలుకూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.

### సీతారాంపురం గ్రామ రైతులకు స్పందించి అండగా తక్షణ ప్రాతిపదికన

# కాలువల మరమ్మత్తు పనులు



ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాలను అమలు పరుస్తున్న ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్. గుండాల మండలంలోని ప్రతి చరిత్ర తిరగ రాయడానికి సిద్ధమైన జెట్ స్పీడ్‌తో కాలువల మర మ్మతు పనులు గ్రామానికి సాగు నీరు అందాలనే ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన యంత్రాం గం సత్వరమే కాలువల మరమ్మత్తు కార్యక్రమాలు మండలంలోని సితరంపురం గ్రామానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కార్యచరణ రూపొం దించి ప్రతి గ్రామానికి నీరు అందించే విధంగా కాలువలని మరమ్మత్తు కార్యక్ర మాలు నిర్వహిస్తున్న. ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్. రైతుల మరోసారి ఫోన్ చేసిన వెంటనే స్పందించిన రైతులకు ధైర్యాన్నిస్తూ రైతు సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడ్పడుతుందని కరువు మండ లంగా గుర్తింపు పొందిన గుండాల మండలాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో గుండాల మండలాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్య పట్ల తరుతగతిన స్పందించిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్ పట్ల కృషిపట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ ఎద్దడి కాలంలో నీటిని అందించే కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆలేరు ఎమ్మెల్యేకి పార్టీ శ్రేణులు, రైతులు ధన్యవాదాలు తెలియజేసి స్పందనకు వందనం అంటూ ఇరు గ్రామాల రైతులు ప్రశంసలు కురుపిస్తున్న నెటిజన్లు అభినందనలు తెలియజేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో గుండాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ మిత్ర కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్‌డిఎ ఏపిడి

### – కార్యాలయ రికార్డులు పరిశీలన

### – సంతృప్తి వ్యక్తం చేసిన ఏపిడి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సంఘమిత్ర (ఐకేపీ) కార్యాలయాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అదనపు పథక సంచాలకులు ఏస్.శారద గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోనీ పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటికీ వరకు మండల వ్యాప్తంగా సంఘం బంధాలకు ఎన్ని బ్యాంక్ లింకెజీ ఋణాలు మంజూరు ఇచ్చారు మరియు శ్రీనిధి ఋణాలు తీసుకున్న లబ్దిదారులు సకాలంలో కడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.సంఘం బంధాలను బలోపేతం చేయడానికి మహిళా సంఘాలను ప్రోత్సహించడానికి సిబ్బంది కృషి చేయాలన్నారు.వరి ధాన్యం కొనుగోలకు ఐకెపి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఎన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారనీ అడిగి తెలుసుకున్నారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద శ్రీనిధి ద్వారా పాడి గేదెలు కొనుగోలు,పెరటి కోళ్ల పెంపకం, మదర్ యూనిట్‌లను అర్హులైన లబ్ధిదారులకు అందచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఏం దాసరి మైసేశ్వర రావు,వెలుగు సీసీ లు పాలకూరి అంజయ్య,సిలువేరు శ్రీనివాస్, తంబాల శంకరయ్య, అకౌంటెంట్ రాణి, ఆపరేటర్ దుర్గ లు ఉన్నారు.

# తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న డిసిసిబి చైర్మన్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గురువారం తిరుపతిలోని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. గత మూడు నెలల క్రితం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్‌గా ఎన్నికైన సందర్భం గా ఆయన కుటుంబ సభ్యులతో స్వామీ వారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కును చెల్లించుకున్నారు.

# అక్రమంగా భూమిని ముటేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయం ముందు యాదగిరిపల్లి గ్రామస్తుల ధర్నా





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 152లో కొంత భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ముటేషన్ చేయించుకున్నారని దీనికి సహకరించిన రెవెన్యూ అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకొని జరిగిన ముటేషన్ను రద్దు చేయాలని కోరుతూ యాదగిరి పల్లి గ్రామస్తులు గురువారం యాదగిరిగుట్ట తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు సీస కృష్ణ, బూడిద సురేందర్, నాయకులు పాపట్ల నరహరి, శిఖ శ్రీనివాస్, రేఖల రాజు తదితరులు మాట్లాడుతూ దోబీ ఘాట్ కోసము మిగిలిన కొన్ని కులాల కోసము అప్పట్లో దొరవారు కొంత భూమిని ఇచ్చారని అన్నారు. ఆ భూమిపై కన్నేసిన కొందరు తమ కు గ్రామంలో ఎటువంటి భూమి లేకున్నా ప్రస్తుతం దానిని అక్రమంగా మ్యూటేషన్ చేసుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారని అన్నారు. ఇది ఏమిటి అని రెవెన్యూ అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే జరిగిన ముటేషన్లు రద్దు చేయాలని అక్రమంగా యాదగిరి పల్లి భూములను ముటేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని యాదగిరిగుట్ట తాసిల్దార్ కార్యాలయ అధికారులపై కూడా జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు తాసి ల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు అక్కడికి చేరుకున్న రెవెన్యూ అధికారు లతో వాగ్వాదానికి దిగారు వాస్తవ పరిస్థితులను యాదగిరి పల్లి గ్రామంలో సర్వే నిర్వహించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం భువనగిరి ఆర్డీవో కార్యా లయానికి వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో ఇదే అంశంపై ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం నిర్వహిస్తామని భూములను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమని అన్నారు. ఇక్కడ భూమి లేకుండా అక్రమంగా ముటేషన్ ద్వారా కొందరు భూమి అక్రమ మార్గంలో దక్కించుకోవాలని చూస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో దీన్ని కొనసాగనివ్వమని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున యాదగిరిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాదరి కిషోర్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం హేయమైన చర్య

### తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ యొక్క దిష్టిబొ మ్మను దగ్ధం చేయడం హేయమైన చర్య అని బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ అడుగు జాడలో నడుస్తూ పోరాడిన విద్యార్థి ఉద్యమ నాయకుడు గత 10సంవత్సరాలు ఈ నియోజకవర్గంలో ప్రజల మన్ననలు పొందిఈ నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధికి పాటు పడిన ప్రజా ప్రజా నాయకుడు గాదరి కిశోర్ అని అన్నారు. అలాంటి గాదరి కిషోర్ యొక్క దిష్టిబొమ్మ దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో రాష్ట్ర అభివృద్ధి నియోజక అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్, తునికి సాయిలు గౌడ్, గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు. గొప్పగానీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈనెల 29న ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు మాదిగల ధర్మయుద్ధ సదస్సు జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల భువనగిరి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు పెద్దల శ్రీను మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు. ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు ఐతదని అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ, రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం ఐతదని మాదిగలు ఎంతో సంతోషించారన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు. విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది. ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదు.మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 29 న ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రం లో జరిగే మాదిగల ధర్మ యుద్ధం సదస్సును మాదిగ ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాకరి రేణుక నరసింగా రావు మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సందల శ్రీనివాస్ మాదిగ, మాజీ జెడ్పిటిసి సందల సుధాకర్ మాదిగ, మాజీ సర్పంచ్ బక్కన దాస్, సోమారపు శంకర్, తంగడిపల్లి బిక్షపతి మాదిగ, కరగళ్ల కుమార్, సోమారపు చంద్రయ్య, కుమార్, బండారి శివశంకర్, ఎడ్ల లింగస్వామి మాదిగ, మచ్చ నరసింహ మాదిగ, గోస్కొండ స్వామి, ఏర్పుల రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# గాదరి కిశోర్ వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలి



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : ఈ సందర్భంగా వారు బాల్నేపల్లిలో మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు అని అన్నారు. గాదరి కిషోర్ చేసిన బాగోతాలు అన్ని ప్రజలకు తెలిసిన మాట వాస్తవం కాదా, అందుకే మొన్న జరిగిన ఎన్నికలలో తుంగతుర్తి ప్రజలు ఘోరంగా ఓడించిన సిగ్గు రాలేదని తీవ్రంగా వారిపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన వచ్చి సుమారు పది నెలల కాలంల అభివృద్ధి అవుతున్న మీ కళ్ళకు కనబడటం లేదా ఇవాళ ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ గానీ, నక్కలగండి ప్రాజెక్టు గానీ, వివిధ హైవే రోడ్లు గాని, ప్రత్యేక నిధులు అభివృద్ధి చేస్తున్నది కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాదని గుర్తు చేశారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి పై మరోసారి రిపీట్ అయితే భవిష్యత్తులో తగిన పరిణామాలకు దారి తీస్తాయని కిషోర్ చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పాలని అన్నారు.

***శాలిగౌరారం :*** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ చేసిన వ్యాఖ్యలు



వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ దిష్టిబొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసిన గాదరి కిషోర్ కుమార్ సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆయన మాటలు ఉన్నాయని ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే నల్లగొండ జిల్లాలోని ప్రజల తగిన బుద్ధి చెపుతారని, ఆయన నోరును అదుపులో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య, ఎస్సి సెల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర చైతన్య రాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు బోడ అరుణ్, ఇంతియాజ్ అమ్మద్, నోముల జనార్దన్, భూపతి అంజయ్య, భూపతి వెంకన్న, చింత ధనంజయ్య, వేముల గోపినాథ్, నూక కిషోర్, బొల్లికొండ గణేష్, లోడంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

***అడ్డగూడూరు :*** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పై మాజీ ఎమ్మేల్యే గాదరి కిశోర్‌కూమార్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కిశోర్‌కూమార్ ఫ్లెక్సీని దహనం చేశారు. అనంతరం వారు మాట్లడుతూ బీఆర్ఎస్ నాయకులకు అధికారం కోల్పోయిన అహంకారం ఏ మాత్రం తగ్గలేదని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించే స్థాయి గాదరి కిశోర్‌కూమార్‌కు లేదని హెచ్చరించారు. తుంగతుర్తి ప్రజలు గత ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించారన్నా విషయాన్ని గుర్తుపెట్టుకొని మాట్లాడాలని అన్నారు. నోరు ఉంది కదా అని మైకుల మందు కూర్చొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లంభట్ల రవీందర్‌రావు, కడారి రమేస్, బైరెడ్డి సందీప్‌రెడ్డి, మారిశెట్టి మల్లేష్, చూక్క యాదగిరి, రామచంద్రు, శ్రీనివాస్‌రెడ్డి, మత్యగిరి, రమేష్, మందుల వెంకటేష్, నరేష్, రవి, సమీర్, మహేష్, సాయి, తిరుపతి, రాజు పాల్గొన్నారు.



***నూతనకల్ :*** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి



చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ముందంజలో ఉంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల పై మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు సరికావని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలపై గాదరి కిషోర్ కుమార్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మాజీ ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కుమార్ మాట్లాడుతున్న భాష తీరును సరి చేసుకోవాలని లేకపోతే ప్రజలు నల్లగొండ జిల్లాలో తిరగనివ్వరని హెచ్చరించారు. ప్రజాస్వామిక బద్ధంగా 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తుంగతుర్తి నియోజకవర్గంలో భారీ ఓటమి చెందిన గాదరి కిషోర్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాడని ఆయన భాష మార్చుకోకపోతే తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొంకుకునూరి సైదులు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు భూరెడ్డి మధుసూదన్ రెడ్డి, గుగులోతు కృష్ణా నాయక్, మూడ్ శంకర్ నాయక్, బాణాల సుదర్శన్ రెడ్డి, బండపల్లి సాగర్, సజ్జన్ నాయక్, లింగాల రామచంద్రయ్య, పసుల వెంకన్న యాదవ్, చిర్ర శ్రీనాథ్, పాల్వాయి పరుశరాములు, గ్రామ శాఖ అద్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, యువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ సాయి, బంటు గణేష్, ఇటికాల వెంకన్న, గోరంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

***మోత్కూర్ :*** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్



రెడ్డి పట్ల తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం మోత్కూరు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో గాదరి కిషోర్ కుమార్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కిషోర్ తన స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, కోమటి రెడ్డి కాలి గోటికి కూడా సరిపోని గాదరి కిషోర్ ఎన్నికల్లో గోర పరాజయం పాలై పదవి లేకపోవడంతో మతిస్థిమితం తప్పిందన్నారు. రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డిపై చేసిన వ్యాఖ్యల్ని వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు తలుచుకుంటే నియోజక వర్గంలో అడుగు పెట్టలేవని కిషోర్ ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేల పూడి వెంకటేశ్వర్లు, పర్రె పాటి యుగంధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, బయ్యని రాజు, కోమటి మత్స్య గిరి, మెంట సురేష్, కూరెళ్ళ కుమార స్వామి, అవిశెట్టి రాజు, బద్ధం నాగర్జున రెడ్డి, పల్లె భిక్షం, బద్ధం వెంకట్ రెడ్డి, మెంట నర్సింహా, అన్నెపు నర్సింహా, మెంట నాగేష్, ఉయ్యాల అంజయ్య, కురిమిళ్ళ రాములు, సుంకిశాల అనిల్, గడ్డం లక్ష్మయ్య, గడ్డం సోమ నర్సయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు అన్నెపు పద్మ, కురిమిల్ల ప్రమీల, సోమలక్ష్మీ పాల్గొన్నారు.

***నాగారం :*** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి ఇసుక దందా చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు గౌడ్ అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మూసీ నది పరిహావక ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన గాలి నీరు అందించాలని ఒక మంచి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే బిఆర్ఎస్ పార్టీ పునాదులు లేకుండా పోతాయని భయంతో విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నతమైన స్థానంలో పుట్టిన నేత అని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తొలిసారి నామినేషన్ వేసిన రోజు కనీసం ఇండికా కార్లేని నాయకునికి



ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఇసుక దందా, దొంగ నోట్ల దందాలు చేసి అవినీతి సొమ్మును కూడ కొట్టుకున్న కిషోర్ మితిమీరి మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలిసారి మంత్రి అయిన సమయంలో నువ్వు ఎక్కడ ఉన్నావు ఒకసారి గుర్తు చేసుకో అని ప్రశ్నించారు. ఇకనైనా అహంకారపూరితమైన మాటలను వదిలి మంచి మాటలతో గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తుంగతుర్తి నియోజకవర్గం గ్రామాలలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి, బయ్యం వెంకన్న, యారాల ఇంద్రసేన రెడ్డి, ఆలకుంట్ల బాలకృష్ణ, మోహన్ రెడ్డి, మామిడి నాగయ్య, జక్కలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

***మోతే :*** మండల పరిధిలోని గురువారం రోజు అప్పన్నగూడెంలో ధాన్యం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మోతె మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతుదరను పొందాలని కోరారు. రైతుల పండించిన ధాన్యంకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో గ్రేడ్ 1 ధాన్యానికి రూ. 2,320లు, సాధారణ ధాన్యానికి రూ. 2,300 ప్రభుత్వం మద్దతు ధరను అందజేస్తుంది, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు రైతులు పాల్గొన్నారు.

మోతే మండల పరిధిలోని బల్లు తండ, బిక్య తండలో ధాన్యం కొను



గోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి, రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు, రైతుల పండించిన ధాన్యంకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో గ్రేడ్ 1 ధాన్యానికి రూ. 2320లు, సాధారణ ధాన్యానికి రూ. 2300 గా ప్రభుత్వం మద్దతు ధరను అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఒ అరుణా, గ్రామ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## వికలాంగుల సంఘం మండల కార్యదర్శి

## పందుల రాజు గౌడ్

సంస్థాన్ నారాయణపురం(మేజర్‌న్యూస్):- మునుగోడు నియోజకవర్గంలోని అర్హులైన వికలాంగులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని వికలాంగుల మండల కార్యదర్శి పందుల రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశారని తెలిపారు. 1995 చట్టం ప్రకారం వికలాంగులకు 35 శాతం రిజర్వేషన్లును కల్పించారిని అన్నారు. నియోజవర్గం వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక వికలాంగునికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి వారికి మనోధైర్యాన్ని కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి తరుపున డిమాండ్ చేశారు.

# పీసీసీ అధ్యక్షుడుని మర్యాద పూర్వకంగా కలిసిన మునుగోడు ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పిసిసి) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని గురువారం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నార్సింగ్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీకి వెన్నంటి ఉన్న కార్యకర్తలకు మంచి పదవులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

# అన్నదానంతో ఆత్మ సంతృప్తి : మేకపోతుల సంతోష్





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అన్నదానంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని ప్రముఖ పారిశ్రామిక వేత్త మేకపోతుల సంతోష్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామానికి చెందిన ఆయన తన జన్మదిన సందర్భంగా వందమంది అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమము మేకపోతుల సంతోష్ ధర్మపత్ని కవిత అన్నదాన కార్యక్రమము ఉమ్మడి అన్నారం శ్రీ కనకదుర్గ భవాని దేవాలయములో అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమము చేపట్టారు. అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు అన్న ప్రసన్న కార్యక్రమము చేయడం ఎంతో పుణ్య ఫలమని అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని హరిహరపుత్ర అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం రావడం చాలా సంతోషకరమని ఆ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు మా కుటుంబంపై మాపై ఉండాలని ఆయన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి నమస్కరించారు. ఈ సందర్భంగా సంతోష్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వాములు సుమారుగా 100 మంది వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మేకపోతుల మట్టయ్య, జయమ్మ, అయ్యప్ప స్వాములు రామినేని ఆనంద్, మీసాల వెంకన్న, జల్లా సాయిరాం, అప్పయ్య, సత్యనారాయణ, ఉపేందర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి మోడల్‌స్కూల్‌లో నైట్ వాచ్‌మన్ ఉద్యోగం కోసం

## అర్హతలున్న వారిచే ధరకాస్తులకు ఆహ్వానం

## మండల విద్యాధికారి గోప్యానాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా వున్న రాత్రి కాపలదారు( నైట్ వాచ్‌మేన్) పోస్టుకు మండల పరదిలోని అర్హతలున్న వారు ధరకాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి ఇస్లావత్ గోప్యానాయక్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఇట్టి ధరకాస్తులు పదవ తరగతి పాసై వుండి, 18 నుండి 45 సం॥రాల లోపు మండల పరిదిలోని మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. ఆశక్తి కల్గిన వారు ఈ నేల 29 -10-2024 సాయంత్రం 5 గం॥ల లోపు పదవ తరగతి విద్యార్హత పర్టిపికేట్, కులం సర్టిపికేట్, ఆదార్ కార్డు పత్రాలతో ధరకాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ధరకాస్తులను మండల విద్యా వణరుల కార్యాలయంలో ఇవ్వవలసిందిగా కోరారు.

# అఖిలపక్షాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



రామన్నపేట, మేజర్ న్యూస్ : రామన్నపేటలో ఆదాని-అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనకై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో పూర్తి స్థాయిలో వ్యతిరేకత తెలిపినందున ఎసెన్షియల్ కమిటీకి వాస్తవికంగా నివేదిక పంపి పరిశ్రమ రాకుండా చూడాలని, రామన్నపేట పర్యావరణ పరిరక్షణ వేదిక,అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగికు కలక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. జరిగింది.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేటలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో దాదాపుగా 10వేల మంది పాల్గొన్నారని వచ్చిన ప్రతీ వారు సిమెంట్ కాలుష్య పరిశ్రమ మాకొద్దు,మా ప్రాంతాన్ని కలుషితం చేయెుద్దు అంటూ వ్యతిరేకించారని,అన్ని గ్రామాల ప్రజలు పరిశ్రమకు వ్యతిరేకంగా మాట్లాడాలని పనులు వదులుకొని మరీ వచ్చి అభిప్రాయాలు తెలిపారని, పూర్తిస్థాయిలో వ్యతిరేకంగా వచ్చిన అభిప్రాయాలను వాస్తవికంగా నివేదిక ఇవ్వాలని, పంపిన నివేదికను బహిరంగపరచి ప్రజాలముందు ఉంచాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య, కో-కన్వీనర్ యం.డి రెహాన్, బీజేపీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ సర్పంచ్ గోదాసు పృధ్వీరాజ్, టిడిపి మండల నాయకులు ఫజల్ బేగ్, కాంగ్రెస్ నాయకులు జమీరొద్దీన్, అక్రమ్, డిఎస్పీ మండల నాయకులు నకిరేకంటి నరేందర్,బావాండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, బీఎస్పీ మండల నాయకులు నోముల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతులమీదుగా పిడి కోడి సమతకు ఘన సన్మానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాళ్ల సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోడి సమతను సూర్యాపేట పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గురువారం సూర్యాపేట కలెక్టరేట్‌లో సత్కరించబడ్డారు. వీరు ఉన్నత పాఠశాల, కళాశాల, యూనివర్సిటీ చదువే రోజుల్లో కబడ్డి క్రీడలో జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారు. కర్ణాటకలో జరిగిన జూనియర్ నేషనల్ కబడ్డీ పోటీల్లో కాంస్య పతకం గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపగాని సోమయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు. వారి వెంట వారి గురువు రిటైర్డ్ పిడి హనుమంతరావు ఉన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన శేఖర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్కని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ గురువారం ప్రజా భవన్‌లో తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన 2023 సంవత్సరంలో మా గ్రామాలలో ఎస్‌డిఎఫ్ నిధుల నుండి వేసిన రూ.17 లక్షల సీ.సీ.రోడ్డు బిల్లులు విడుదల చేయాలని కోరారు. స్పందించిన మంత్రివర్యులు వీలైనంత త్వరగా బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీట్ యువర్ ఎస్పీ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా చింతపల్లి పోలీసు స్టేషన్‌లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ ఎస్పి కార్యక్రమాన్ని నిర్వహించానున్నారని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల గురించి ఎస్పిని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న పథకాలను గడపగడపకు తీసుకెళ్లి బిజెపి పార్టీ సభ్యత్వాలను చేయించాలని సూర్యాపేట జిల్లా సభ్యత్వ నమోదు పదాధికారి మర్రి మోహన్ రెడ్డి కోరారు. గురువారం మోత్కూర్‌లో నియో స్పోర్ట్స్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో బూతు అధ్యక్షులు, జిల్లా కమిటీ నాయకులతో మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల్లో గెలుపొందాలంటే ప్రతి బూత్‌కు తప్పనిసరిగా 300 సభ్యత్వాలకు తక్కువ కాకుండా చేయించాలని, భవిష్యత్తులో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే స్థానిక సంస్థల్లో గెలిస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తెలిపారు. అధికార పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్యం చేయాలని కోరారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ కాపే రవి, కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, అడ్డగూడూర్ మండల అధ్యక్షుడు సైదులు, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ నాయకులు చేకూరు మల్లేశం, ముత్తినేని తిరుమలేష్, ఎడ్ల రాము, తీగల శ్రీధర్, అన్నెపు సత్యనారాయణ, పోల్కం శివ తదితరులు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ కంపెనీ నిర్మాణం పై

# ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకంచిన ప్రజలకు కృతజ్ఞతలు

## సిరిగి రెడ్డి మాల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండల కేంద్రంలో అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణకు మండలంలో వివిధ గ్రామాలల్లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజలు విచ్చేసి ముక్తకంఠంతో వ్యతిరేకించిన వారికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మాల్లారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం



చండూరు, మేజర్‌న్యూస్ : రైతు సేవా సహకార సంఘం చండూరు ఆద్వర్యంలో మండలంలో (5) కేంద్రాలు 1.పి.పి. సి చండూరు -దొడ్డు రకం(అంగడిపేట) 2.పి.పి.సి చండూరు - సన్నరకం (సంఘ ఆవరణ) 3.పి.పి.సి కొండాపురం - దొడ్డురకం, 4.పి.పి.సి తెరటుపల్లి - దొడ్డు రకం, 5.పి.పి. సి కస్తాల - దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు గౌరవ అధ్యక్షులు, డి.సి.సి.బి కోడి సుష్మా వెంకన్న ఆర్డీవో డి.సుబ్రమణ్యం ప్రారంభోత్సవం చేయనైనది. కావున రైతులు తమ యొక్క వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ - ఏ-కు 2302, గ్రేడ్ -బికు 2300 రూపాయలు సన్న రకం వడ్లు పండించిన రైతులకు ప్రోతహంగా 500/- రూపాయలు బొనస్ ప్రకటించడం జరిగినది కావున మండల కేంద్రం లోని రైతులు తమ వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దు ప్రభ్యుత్వం తెలిపిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందగలరు అలానే రైతులు వడ్లను కేంద్రానికి తీసుకవచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు పుస్తకం, భూమి పాసుపుస్తకాలు ఒకే రైతువి కేంద్రంలో సమర్పించగలరు తేమ 17% లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు తమ ఆధార్ కార్డుకి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలి అదే విందంగా రైతులు తమ పంట నమోదు వరి అని ఉన్నదో లేదో అని తమ ఏఇఓ దగ్గర సరిచూసుకోగలరు. ఈ అవకాశాన్ని మండల రైతు సోదరులు సద్వినియోగం చేసుకోగలరని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో పి.రాంరెడ్డి, ఎమ్మార్వో దశరథ, ఏ.ఓ.రేవతి, ఏఇఓ నాగార్జున సంఘ డైరెక్టర్లు గుండమల్ల శ్రీనివాస్, కట్ట భిక్షం, బోడ ఆంజనేయులు, మొగుదాల దశరథ, చింత శకుంతల, మిట్టపల్లి రాజు, డోలె నర్సాజీ, గిరి సత్తయ్య, అచ్చిన శ్రీనివాసులు, చెరుపల్లి ఆంజనేయులు, బాణవత్ ఘాసిరాం, దుబ్బాక రాములు, సంఘ సిబ్బంది, దోటి వెంకటేష్ యాదవ్, అనంత చంద్రశేఖర్, కారింగు రాముర్తి రైతులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

***గుర్రంపోడు :*** మండలం కోయిగూరోని బావిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



గురువారం జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని, ధాన్యం విక్రయించిన 2రోజుల్లో ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని వారన్నారు. జిల్లా వ్యాప్తంగా 325 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,సన్న ధాన్యం కొనుగోలుకు మరో 82 కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, తాలు లేకుండా చూసి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ శైలజ, ఏఓ మాధవ రెడ్డి, ఏపీఎం యాదయ్య, సీసీ శేఖర్, ఆర్ఐలు సైదులు, ప్రతాప్, ఏఈఓ రామాంజనేయులు, కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్‌కి ఘన సన్మానం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం రథోత్సవ భవనంలో గురువారము చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం అధ్యక్షతన ఏర్పాటుచేసిన పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ సన్మాన కార్యక్రమంలో భాగంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిరుపేద చేనేత కార్మిక ఐదు కుటుంబాలకు తడక రమేష్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి సేవ దృక్పథాన్ని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్, గౌరవ అధ్యక్షులు వేషాల మురళి, శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ, చీరల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, సిల్క్ యారం అధ్యక్షుడు సురపల్లి రవి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, టై అండ్ డై సెక్రటరీ ముస్కూరి నరసింహ, ప్రముఖ వ్యాపారవేత్త భోగవిష్ణు, ఆటిపాముల మహేందర్, ఈ పూరి విష్ణు, భారత భూషణం, వద్దేపల్లి విష్ణు, ఏలే శ్రీనివాస్, గుండు శ్రీరాములు, బింగి భాస్కర్, మెరుగు శశికళ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయానిధి అండగా ఉంటుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురం చెందిన నాగమల్ల శ్రీను, ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన చెక్కును నూకల సందీప్ రెడ్డి లబ్ధిదారునుకి 60 వేల చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకొని అప్పు అయిందని బాధపడవద్దని అన్నారు. మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ముస్తఫా, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు, 07 వార్డు ఇంచార్జీ కొదమ గుండ్ల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి హరిబాబు, బొల్లేదు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**పాలకవీడు** మండలం గుండెబోయినగూడెం గ్రామానికి చెందిన ముండ్ల సతీష్, భూతరాజు నాగలక్ష్మిలకు మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి రూ. 1.20.000 వేలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కులను మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. అలాగే గుండ్ల పహాడ్ గ్రామానికి చెందిన సాయమ్మకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 60.000వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ నరసింహారావు, ముండ్ల నగేష్.యండి వాజీద్.సందీప్.ముండ్ల మట్టయ్య. కోటి. వెంకటేష్. పవన్.బాబు పాల్గొన్నారు.

# బస్సులను తనిఖీ చేసిన డిఎం రమేష్ బాబు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని వద్ద ఎక్స్ రోడ్డు వద్ద దేవరకొండ డిపో మేనేజర్ గురువారం బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతో సురక్షితంగా ఉంటుందని ప్రయాణికులతో చెప్పారు. టికెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని సూచించారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు, రిజర్వేషన్లు, తదితర అంశాలపై అవగాహన పొందడానికి ఆర్టీసీ పొందుపరిచిన యాప్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. స్థానిక బస్టాండ్ వద్ద ప్రైవేటు వాహనాలను నిలిపివేయరాదని ఆయన అన్నారు. ఆయన వెంట సి ఐ.(జనరల్) ఉపేందర్, టిఐటియు.3 దీప్లాల్, డ్రైవర్ ఇద్దయ్య తదితరులు ఉన్నారు.

# మదర్ డైరీ పాల సేకరణ ధర తగ్గించొద్దు

## నష్టాల పేరిట తగ్గిస్తున్న కాంగ్రెస్ సర్కార్

## సంధిలా భాస్కర్ గౌడ్

రాజాపేట, మేజర్‌న్యూస్ : మదర్ డైరీ పాల సేకరణ ధర తగ్గించే ప్రతిపాదనను విరమించుకోవాలని పాడి రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలని రైతుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం మానుకోవాలని,రాజాపేట పాల సంఘం చైర్మన్ సంధిలా భాస్కర్ గౌడ్ ఉన్నారు.గురువారం హయత్ నగర్ డైరీ ప్రధాన కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలో వివిధ గ్రామాల పాల సంఘం చైర్మన్ తో కలసి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి,పాల ధరను తగ్గించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. అలాగే పాడి రైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించే విధంగా చూడాలని కోరారు. దీనిపై మదర్ డైరీ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ లు పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఒగ్గు బిక్షపతి,సతీష్ రెడ్డి,రంగయ్య,ఏమ్మా వెంకటేష్, రామిడి బాబు రెడ్డి,బీదరబోయిన రవి,నాగరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పబ్లిక్ హియరింగ్ పై ప్రజా పోరాటం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పబ్లిక్ హియరింగ్‌లోకి చుట్టూరా ఉన్న పది గ్రామాల ప్రజలు, సుమారుగా 25వేల మంది స్వచ్ఛందంగా వీచ్చేసి తమ యొక్క నిరసనను వ్యక్తం చేశారని. కాలుష్య కారక ఫ్యాక్టరీలకు వ్యతిరేకంగా రామన్నపేటలో జరిగిన పోరాటం చారిత్రాత్మకమైనదని, నిన్న ప్రజల యొక్క ఆగ్రహావేశాలను దృష్టిలో పెట్టుకుని, పాలకుల యొక్క అభిప్రాయాలను మార్చుకుని ఎట్టి పరిస్థితులలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం రామన్నపేట పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి సిద్ధం కావద్దని, నూనె వెంకట్ స్వామి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మోడీకి ఏజెంట్గా మారి అంబానీకి లొంగిపోయి, 500 మంది పోలీసులను మోహరించి ప్రజాబీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి, ప్రతిపక్ష నాయకులుగా ఉన్న తనను మరికొందరిని హౌస్ అరెస్టులను కావించి దూరప్రాంతాలకు తరలించి నిర్బంధించారని, ఆయన అన్నారు. ప్రజా పోరాట సమితి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడుతామని, నూనె వెంకట్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఅర్‌పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ ప్రజాపతి, పిఆర్పిఎస్ రామన్నపేట మండలం అధ్యక్షుడు నన్నూరి శంకర్ రెడ్డి, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బొడ్డు శంకర్, రిటైర్డ్ ఎం.ఈ.ఓ. బొడ్డు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.